క్లుప్తంగా

నేడు పతంగుల పోటీలు

కోస్గి: మకర సంక్రాంతి పర్వ దినాన్ని పురస్కరించుకొని నేడు సోమవారం గాలిపటాల ఎగిరివేత పోటీలు, మహిళలకు ఆన్‌లైన్‌లో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎకో ఫ్రెండ్లీ యూత్ అసోసియేషన్ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు తమ ఇళ్ల ముందు ముగ్గులు వేసి వేసిన ముగ్గులను వాట్సాప్ ద్వారా పంపించాలని, అత్యుత్తమ ముగ్గులను ఎంపిక చేసి బహుమతులు అందజేస్తామన్నారు. మహిళలు తమ ముగ్గులను 9951324069, 9441016563, 9494273752 నంబర్లకు పంపించాలన్నారు.

ప్రమాదకరంగా మలుపు



మాగనూర్: మండలంలోని వర్కూర్ నుంచి నేరడగం గ్రామానికి బీటీరోడుపై పలుచోట్ల మలుపు ప్రమాదకరంగా ఉన్నాయి. దీంతో ఈ రోడ్లపై ప్రయాణికులు వెళ్లడానికి జంకుతున్నారు. ఈ మార్గంలో గతంలో చాలా ప్రమాదలు కూడా సంబంవించిన అధికారులు మాత్రం స్పందించడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పదించి మలుపుల వద్ద ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు తగిన జాగ్రత్తలు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

మక్తల్: లయన్స్‌క్లబ్ అంతర్జాతీయ వ్యవస్థాపకుడు మెల్విన్ జయంతి సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మెలివ్విన్ జోన్ జయంతి ఘనంఘా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణి, బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ శరణ్య, కె.శ్రీనివాస్‌రెడ్డి, కర్ని‌స్వామి, అడేం సత్యనారాయణ, కట్టవెంకటేష్, శరణప్ప, రవికుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీ టికెట్ బీసీలకు ఇవ్వాలి



కోస్గి: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పాలమూరు బీజేపీ టికెట్‌ను బీసీలకు ఇవ్వాలని ఆ పార్టీ నియోజకవర్గ కో కన్వీనర్ కోటకొండ రాము డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో పార్టీకోసం 14సంవత్సరాలుగా పనిచేస్తున్న శాంతికుమార్‌కు పాలమూరు నుంచి టికెట్ ఇవ్వాలని పార్టీ అదిష్టానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నారాయణ, మండల అధ్యక్షుడు సీబీ వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్, భాస్కర్, రమేష్ పాల్గొన్నారు.

మహిళ కడుపులో కణతి తొలగింపు

నారాయణపేట రూరల్: మండలంలోని భైరంకొండకు చెందిన (45)సంవత్సరాల నర్సమ్మ అనారోగ్యంతో పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరింది. అయితే పరీక్షించిన వైద్యులు ఆమె కడుపులో గడ్డ ఉన్నట్లు గుర్తించారు. ఆదివారం ఆపరేషన్ చేసి 10కిలోల క్యాన్సర్ గడ్డను తొలగించారు. పాలమూర్ పట్టణానికి చెందిన వైద్యులు రాజ్‌కుమార్, గీతా, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నర్వ: మండల కేంద్రానికి చెందిన హరిజన్ కట్ట చిన్న నర్సింంంహులు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. ఈ సందర్భంగా ఆయన కుటుంబాన్ని మాజీ పీఏసీఎస్ చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం బాధితకుటుంబానికి రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయనతోపాటు నాయకులు కురుమూర్తి, సాహెబుహుస్సేన్ ఉన్నారు.

బసవేశ్వరుడి మార్గం అనుసరణీయం

మహబూబ్‌నగర్ న్యూటౌన్: బసవేశ్వరుడి మార్గం అనుసరణీయమని వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం పట్టణ అధ్యక్షుడు పోకల శివుడు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్‌బెల్ట్‌లో బసవేశ్వరుడి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూజలు నిర్వహించారు. నాగభూషనం, వీరభద్రయ్య, ఉమాపతి, మల్లికార్జున్, రవీందర్, బస్వరాజ్, తదితరులు పాల్గొన్నారు.

పిన్నంచర్లలో ఆటల పోటీలు

ఆత్మకూర్: మకర సంక్రాంతి సందర్భంగా మండల పరిధిలోని పిన్నంచర్లలో సర్పంచ్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఖోఖో, వాలీబాల్ తదితర క్రీడలు నిర్వహించారు. ఆదివారం రాత్రి స్థానిక అభయాంజనేయస్వామి ఆలయం ప్రాంగణంలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు నగదు, బహుమతులు అందజేశారు. మాసన్న, మశ్చేందర్‌గౌడ్, ఖాజన్న, హరీష్‌గౌడ్, జగన్ ఉన్నారు.



మక్తల్‌లో



ఊట్కూర్‌లో..

ఉత్సాహంగా భోగి పండుగ



ఎలిగండ్లలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు



కృష్ణాలో..

- భోగి మంటలు, ఇళ్లముందు రంగవల్లులు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- హరిదాసుల, గంగిరెద్దుల ఆటపాటలు

మక్తల్: నియోజకర్గంలోని వివిధ మండల, ఆయా గ్రామాల్లో ప్రజలు సంక్రాంతి పండుగ సంబరాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. హరిదాసులకు ధాన్యం దానం చేశారు. ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. మక్తల్ మండలంలోని వల్లభాపురం పుష్కరఘాట్ వద్ద భక్తులు పుణ్యక్షేత్రాన్ని దర్శించుకుని పవిత్ర కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించారు.

మరికల్: మండలంలోని ఎలిగండ్లలో సంక్రాంతి బోగి పండగా సందర్భంగా ఆదివారం మహిళలు ముగ్గుల పోటీలను నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొని రంగు, రంగుల ముగ్గలను వేసి ఆకట్టుకున్నారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేసినట్లు నిర్వాహకులు నరేష్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని చిన్నపొర్ల, మల్లేపల్లి, పెద్దజట్రం, బిజ్వార్, పులిమామిడి తదితర గ్రామాల్లో మహిళలు ఇండ్లవద్ద రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బిల్లను పెట్టి పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున గ్రామాల్లో బోగిమంటలు ఏర్పాటు చేశారు. అనంతరం దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నపొర్ల సర్పంచ్ రవీందర్‌రెడ్డి, ఆనంద్, రాజు, నర్సింహులు పాల్గొన్నారు.

మాగనూర్: సంక్రాంతిని పురష్కరించుకుని మండలంలోని యువకులకు, చిన్నారులు సంక్రాంతి క్రీడాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బాలురాజు మాట్లాడుతూ.. పండగ వేడుకలను పురష్కరించుకుని గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా పోటీలను నిర్వహించడం ద్వారా స్థానిక యువతలో చైత్యనం వస్తుందన్నారు. గ్రామస్థాయితోపాటు మండల, జిల్లాస్థాయి పోటీలు నిర్వహించి ప్రతిభను వెలికితీయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు, ఎంపీపీ శ్యామలమ్మ, ఉప సర్పంచ్ సుధా, సీపీఎం నాయకులు ఆంజనేయులు, నర్సింహులు, నరేష్, రాఘవేంద్ర, ఆనంద్‌గౌడ్, వెంకటయ్య పాల్గొన్నారు.

నర్వ: సంక్రాంతి పండగ సంబరాల్లో భాగంగా ఆదివారం మండలంలో బోగి పండగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఇండ్లవద్ద రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బిల్లను పెట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఇళ్ల వద్ద రంగవల్లలను అలంకరించి గొబ్బెమ్మలను పెట్టి పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో బోగి పండుగ సందర్భంగా ఆలయాల్లో పూజలు నిర్వహించారు.

కృష్ణా: మండలంలోని ఆయాగ్రామాల్లో ఆదివారం బోగి పండగను ఘనంగా నిర్వహించారు. మహిళలు ఇండ్లవద్ద రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బిల్లను పెట్టి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఒకరికొకరు పండగ శుభాకాంక్షలు తెలిపారు.

ధన్వాడ: మండలంలో రంగు రంగుల ముగ్గలతో..భోగి మంటల్లో యువత, మహిళలు ఆనందంగా భోగి పండగను నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో రంగవల్లికలతో ఇంటిముందు అలరించారు. ఉదయాన్నే లేచి ముగ్గులతో మహిళలు మునిగిపోయారు.

దామరగిద్ద: మండలంలోని అన్ని గ్రామాల్లో లోగిళ్ల ముందు సంక్రాంంంతి ముగ్గులు శోభయామానంగా కనువిందు చేశాయి. మహిళలు తమ పైపుణ్యాలను ప్రదర్శిస్తు పండగ వైభవాన్ని తెలిపే ముగ్గలను వేశారు. అందమైన ముగ్గులపై గొబ్బెలను ఉంచి పసుపు కుంకుమలతో పూజించారు. చిన్నారులు గాలిపటాలతో సందడి చేశారు. హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటపాటలతో పండగలను ఉత్సవంగా నిర్వహించారు.



దామరగిద్దలో..



ఊట్కూర్‌లో..



దామరగిద్దలో ముగ్గు వేస్తున్న యువతి

క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకోవాలి



పేటలో క్రీడాకారులతో నాయకులు

నారాయణపేట రూరల్: యువత క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకోవడంతో ఆరోగ్యకరంగా జీవించడానికి ఆస్కారం ఉంటుందని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథ జిల్లా కార్యదర్శి బి.రాము అన్నారు. మండలంలో కోటకొండలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి క్రీడాపోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని అందిస్తాయన్నారు. అనంతరం కబడ్డీ, వాలీబాల్, పరుగుపందెం పోటీలను నిర్వహించారు. సర్పంచ్ విజయలక్ష్మి, సంఘం నాయకులు భాస్కర్, బలరాం, కాశప్ప, రాజు, బాలప్ప, దస్తప్ప, బాలకృష్ణ, భీమేష్, రమణ, అనిల్, శీను పాల్గొన్నారు.

ముగిసిన క్రీడా పోటీలు

ఊట్కూరు: సంక్రాంతి పండగ సందర్భంగా మండలంలోని ఊట్కూరు, పగిడిమారి గ్రామాల్లో నిర్వహించిన టోర్నమెంట్స్ ఆదివారం ముగిశాయి. మండలంలోని బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించగా మొదటి బహుమతి కోస్గి జట్టుకు, ద్వితీయ బహుమతి నారాయణపేట జట్టుకు అందజేశారు. పగిడిమారిలో క్రికెట్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి గెలుపొందిన వారికి 21000లు, సుధాకర్‌రెడ్డి, రెండో బహుమతి రూ. 10500 భాస్కర్‌రెడ్డి, అహ్మద్ దాతలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్, సుధాకర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్, నారాయణరెడ్డి, రఘు, రమేష్, శేఖర్‌రెడ్డి, విష్ణుమూర్తిగౌడ్, పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత



నర్వ: మండలంలోని పెద్దకడ్మూర్, బెక్కర్‌పల్లి గ్రామాల్లో ఆదివారం రాత్రి 50 క్వింటాళ్ల రేషన్‌బియ్యం పట్టుకున్నట్లు ఎస్ఐ కురుమయ్య తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు ఆ గ్రామాల్లో మినీడీసీఎంలో 50క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని లోడ్ చేస్తుండగా పట్టుకున్నామన్నారు. ఈ సందర్భంగా విచారణ చేపట్టగా వందబస్తాల రేషన్ బియ్యాన్ని అమరచింతకు తరలిస్తుండగా దాడిచేసి పట్టుకున్నామన్నారు. ఈ బియ్యం లోడ్ వాహనాన్ని స్టేషన్‌కు తరలించి డ్రైవర్ రేపల్లి ఆంజనేయులుపై కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చర్యలేవీ..?

చేప వంటకాల పేరిట మద్యం అమ్మకాలు

- జూరాల ఎడమ కాల్వ వద్ద అక్రమ దందా
- చర్యలు చేపట్టని అధికారులు



జూరాల ఎడమ కాల్వ సమీపంలో చేప వంటకాల గుడారాల్లో మద్యం విక్రయాలు(ఫైల్)

అమరచింత: ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమ కాల్వ వద్ద చేప వంటకాలకు షెడ్లు ఏర్పాటు చేసుకున్నారు. వాటితో పాటు మద్యం విక్రయాలు చేపడుతున్నారు. గ్రామాల్లో బెల్టు షాపులుంటే చర్యలు తీసుకుంటామని ప్రకటిస్తున్న అధికారులు వీటిని నియంత్రించలేక పోతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎడమ కాల్వ సమీపంలో చేప వంటకాల తయారీ ఉండటంతో ప్రాజెక్టు సందర్శనార్థం వస్తున్న పర్యాటకులతో పాటు సమీపంలోని అయా గ్రామాల యువకులతో నిత్యం కిటకిటలాడుతోంది. వీటికి తోడు కొంతమంది అక్రమంగా మద్యాన్ని చేప వంటకాల గుడారాల్లో విక్రయిస్తుండటంతో మందు, చేప ముక్కలతో విందు చేసుకోడానికి వస్తుంటారు. కొన్ని సంవత్సరాలుగా ఇదే తంతు కొనసాగుతుండటంతో దూర ప్రాంతాల నుంచి వినోదం కోసం వస్తున్న యువకులు ప్రధాన ఎడమ కాల్వలో ప్రవహిస్తున్న నీటిని చూస్తూ.. వాటిలో సరదాగా ఈత పడేందుకు యత్నిస్తూ.. తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు.

- జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరదనీరు వచ్చి చేరుకునే సమయంలో క్రస్ట్‌గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదులుతున్న సందర్భంలో పుష్కరఘాట్ వద్ద వేగంగా ప్రవహిస్తున్న నీటిలో సెల్ఫీల మోజులో కాలు జారిపడటం, ఈతకొట్టడం వంటి సంఘటనలతో ఎంతో మంది ప్రాణాలను తమ కుటుంబ సభ్యుల ముందే పోగొట్టుకున్నారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు దిగువ పుష్కరఘాట్ రహదారిని మూసివేయడంతో పర్యాటకులను అటుగా వెళ్లనీయకుండా నివారించ గలుగుతున్నారు.

మద్యం విక్రయాలే ప్రధాన కారణం..

జూరాల ప్రధాన ఎడమ కాల్వ విభాగంలో చేపవంటకాల వద్ద అక్రమంగా మద్యం విక్రయించడంతో యువకులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి విందు వినోదాల కోసం అధిక సంఖ్యలో వస్తుంటారు. బయటి మార్కెట్ కన్న అత్యధికంగా మద్యం అమ్ముతున్నా.. ఎంజాయి చేయాలనే భావనలో ఉన్న యువకులు, వాటిని కొనుగోలు చేస్తూ.. అక్కడే సేవిస్తూ.. మద్యం మత్తులో ప్రవహిస్తున్న కాల్వలో దిగే ప్రయత్నాలు చేస్తున్నారు. నాలుగు సంవత్సరాల కిందట మద్యం విక్రయాలపై చర్యలు తీసుకున్న యంత్రాంగం ప్రస్తుతం పట్టించుకోకపోవడంతో మద్యం విక్రయాలు జోరందుకున్నాయి.

మద్యం విక్రయాలు అరికట్టేందుకు చర్యలు..



ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమ కాల్వ సమీపంలో చేప వంటకాల తయారీ గుడారాల వద్ద అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారని తెలిసింది. ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో మద్యం అమ్మకాలు, మద్యం సేవించడం నిషేధం. అక్రమంగా మద్యం విక్రయించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.

– జగన్మోహన్ ఎస్ఐ, అమరచింత

మహాసభలను విజయవంతం చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న కిరణ్

మక్తల్: ఈ నెల 28న, వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రథమ మహసభలను విజయవంతం చేద్దామని ఐఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కిరణ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని వర్కర్స్ యూనియన్ జనరల్‌బాడీ సమాశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న పంచాయతీ వర్కర్స్‌ను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల కష్టాలను గుర్తించి ప్రమాదబీమా రూ. 10లక్షలు, గ్రాట్యూటీ, పీఎఫ్, కనీస వేతనం అమలు దిశగా చర్యలు చేపట్టాలన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి పెండింగ్‌లో ఉన్న వేతనాలను అందించాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘం నాయకులు నరేష్, వెంకటేష్, ఆంజనేయులు, అంజమ్మ, నారాయణ, చెన్నయ్య, శ్రీనివాసులు, నర్సింహ పాల్గొన్నారు.

ఇంటింటికీ శ్రీరాముడి అక్షతలు



పేటలో ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామస్తులు



కృష్ణాలో..

నారాయణపేట రూరల్: మండలంలోని అంత్వార్ గ్రామంతోపాటు పట్టణ శివారులోని బీమండికాలనీ, మున్సిపల్ 22వార్డులో అయోధ్య నుంచి తీసుకుని వచ్చిన అక్షతలను ఆదివారం భక్తి శ్రద్ధలతో ఊరేగింపు చేపట్టారు. అనంతరం ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామ ప్రజాప్రతినిధులు, పెద్దలు పాల్గొన్నారు.

దామరగిద్ద: అయోధ్య రామాలయ ఉత్సవాల్లో భాగంగా శ్రీరాముడి అక్షతలు ఇంటింటికీ అందజేస్తున్నారు. ఆదివారం మండలంలోని మద్దెల్‌బీడ్, నర్సాపూర్ గ్రామాల్లో అక్షతలు పంపిణీ నిర్వహించారు. ఆయా గ్రామాల్లో రామ మందిరం నుంచి ఆంజనేయస్వామి ఆలయం, శివాలయం, జగన్మాత ఆలయాలకు ప్రత్యేక భజనలతో అక్షతలను తరలించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రత్యేక బృందాలుగా జైశ్రీరాం నినాదాలతో ఇంటింటికీ అక్షతలను కరపత్రాలు అయోధ్య ఆలయ చిత్రపటాన్ని పంచి పెట్టారు. అనంతరం ఈ నెల 22న జరగనున్న ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా చేపట్టనున్న కార్యక్రమాలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటప్ప, రిటైర్డ్ ఉపాధ్యాయుడు వెంకటయ్య, మాజీ సర్పంచ్ బాలప్ప, పోలీస్ అధికారి చంద్రప్ప, మాజీ ఎంపీటీసీ గోపాల్, నరేష్‌గౌడ్, వెంకటేష్, శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి, వెంకట్రాములు, నరహరిగౌడ్, బసిరెడ్డి, వెంకట్రాములు, కృష్ణ, బస్సప్ప, భాస్కర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా: మండలంలోని కున్సిలో ఆదివారం అయోధ్య నుంచి వచ్చిన రాముడి అక్షతలను ఆయాగ్రామాల్లో ఇంటింటికీ పంపిణీ చేశారు. అంతకుముందు గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో అర్చకుడు శ్రీకాంతచారి ఆధ్వర్యంలో అక్షతలను ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు భజనలు చేస్తూ ఇంటింటికీ అక్షతలను భక్తులకు అందజేశారు. సర్పంచ్ శంకరమ్మఆంజనేయులుగౌడ్, గ్రామ నాయకులు నల్లె నర్సప్ప, ఆలయ పూజారులు మోనప్ప, బసవ, శరణప్ప పాల్గొన్నారు.



మద్దెల్‌బీడ్‌లో అక్షతలు పంపిణీచేస్తున్న గ్రామస్తులు

క్రికెట్ పోటీలు ప్రారంభం



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

మరికల్: స్వామి వివేకానంద యువజన వారోత్సవాల సందర్భంగా ఆదివారం మండల యువక మండలి ఆధ్వర్యంలో యువజన క్రీడాపోటీలను వైస్ ఎంపీపీ రవి, సర్పంచ్ గోవర్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ప్రతి ఏడాది నిర్వహించే మాదిరిగా అన్ని రకల క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ముగ్గుల పోటీల అనంతరం క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. గెలుపు, ఓటములను సహజంగా తీసుకొని ఆడాలని సూచించారు. అలాగే సూర్య చంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం క్రీడాకారులకు ఫౌండేషన్ అధినేత సూర్యమోహన్ క్రీడ దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గ్రామీణ క్రీడల్లో రాణిస్తేనే వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. యువక మండలి అధ్యక్షుడు రవికిరణ్, ఎంపీటీసీ గోపాల్, సూర్యమోహన్, రాజేష్, కృష్ణయ్య, హరిష్, రామకృష్ణ, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

తిరుమలనాథస్వామి బ్రహ్మోత్సవాలు



బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న డీకే అరుణ

మహబూబ్‌నగర్ న్యూటౌన్(హన్వాడ): మండల పరిధిలోని గొండ్యాల సమీపంలో వెలసిన స్వయంభు తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలు స్థానిక సర్పంచ్ వెంకటయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ నెల 12 నుంచి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు 16వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఆదివారం బండ్లు తిరిగే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, ఎన్‌పీ.వెంకటేశ్ తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. రఘురాంగౌడ్, వెంకటయ్య, వెంకటాద్రి, రామకృష్ణ పాల్గొన్నారు.

రాజముద్ర చిహ్నం పూర్తి చేయరూ..!



అసంపూర్తిగా భారత రాజముద్ర చిహ్నం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: సుందరీకరణలో భాగంగా సుమారు ఆరు నెలల క్రితం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ జంక్షన్ వద్ద చిన్న పార్కును ఏర్పాటు చేశారు. అందులో ఆర్చ్ నిర్మించి ఎడమవైపు సుభాష్‌చంద్రబోస్, కుడివైపు గౌతమబుద్దుడి విగ్రహాలను పెట్టారు. అయితే వీటికి పై భాగంలో భారత రాజముద్ర చిహ్నాన్ని ఇప్పటికీ మున్సిపల్ అధికారులు పూర్తి చేయలేకపోయారు. వాస్తవానికి శాసనసభ ఎన్నికల కోడ్‌ను గత నెల 5న ఎత్తేశారు. 40 రోజులైనా తిరిగి అటువైపు ఎవరూ కన్నెత్తి చూడలేదు. నలువైపులా సింహాల ముఖ భాగం మాత్రమే పెట్టి అది కూడా అసంపూర్తిగా వదిలేశారు. ఇప్పటికైనా మిగిలిపోయిన పనులను పూర్తి చేయాలని రాష్ట్ర దళిత పాంథర్స్ సొసైటీ అధ్యక్షుడు పట్నం చెన్నయ్య ఒక ప్రకటనలో కోరారు. దీనిపై మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి చొరవ తీసుకుని అధికారులకు తగు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

హన్మంత్‌రావు మృతికి సంతాపం

ఆత్మకూర్: కురుమూర్తి దేవస్థానం మాజీచైర్మన్, తిప్డంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ హన్మంత్‌రావ్ మృతిపై మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, సంస్థనాదీషులు రాజ శ్రీరాంభూపాల్ సంతాపం తెలిపారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న హన్మంత్‌రావ్ ఆదివారం మధ్యాహ్నం ఇంట్లోనే మృతి చెందారు. తిప్డంపల్లి గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు, హన్మంత్‌రావ్ సతీమణి సుచిత్రను, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.